నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి: 11   సంచిక: 485   ఆదివారం, 29 సెప్టెంబర్, 2024   పేజీలు - 4   వెల : 3/-









## కుటుంబ డిజిట్ కార్డులో..
# మహిళే యజమాని

- ఒకే కార్డులో రేషన్, ఆరోగ్య, ఇతర పథకాల వివరాలు
- ప్రస్తుత అందుబాటులోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధరణ
- అక్టోబరు 3 నుంచి పైలెట్‌గా క్షేత్ర స్థాయి పరిశీలన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలని, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలు కార్డు వెనుక ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు (ఎఫ్‌డీసీ) సంబంధించి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై ఈ నెల 25వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు రాజస్థాన్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్రల్లో పర్యటించిన అధికారులు చేసిన అధ్యయనంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కార్డుల రూపకల్పలో ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు, కార్డులతో కలిగే ప్రయోజనాలు, లోపాలను అధికారులు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ డిజిటల్ కార్డుల రూపకల్పనపై అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న రేషన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఐటీ, వ్యవసాయ, ఇతర సంక్షేమ పథకాల్లోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ చేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల కార్డుల రూపకల్పన, జారీలో ఉన్న మేలైన అంశాలను స్వీకరించాలని, లోపాలను పరిహరించాలన్నారు. బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డుల వంటి అనవసర సమాచారం సేకరించాల్సిన పని లేదన్నారు.

ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలో పైలెట్‌గా రెండు ప్రాంతాల్లో... ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సమచార సేకరణ, వాటిల్లో ఏం ఏం పొందుపర్చాలి, అప్‌డేట్‌కు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో ఆదివారం సాయంత్రంలోగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహలతో కూడిన మంత్రివర్గ ఉప సంఘానికి అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రివర్గ ఉప సంఘం సూచనల మేరకు అందులో జత చేయాల్సిన, తొలగించాల్సిన అంశాలను సమగ్ర జాబితా రూపొందించాలని సూచించారు. అనంతరం రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో రెండు ప్రాంతాలు ఒక గ్రామీణ, ఒక పట్టణ ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలని సీఎం సూచించారు. (పూర్తిగా గ్రామీణ ప్రాంతాలున్న నియోజకవర్గాల్లో రెండు గ్రామాలు, పూర్తిగా పట్టణ/నగర ప్రాంతాలు ఉన్న నియోజకవర్గాల్లో రెండు వార్డులు/ డివిజన్లను ఎంపిక చేస్తారు.)

కుటుంబాల నిర్ధరణ, ఫ్యామిలీ డిజిటల్ కార్డుల వివరాలకు సంబంధించి అందుబాటులో ఉన్న డాటా ఆధారంగా అక్టోబరు మూడో తేదీ నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి (డోర్ టూ డోర్) పరిశీలన చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టును పకడ్బందీగా చేపట్టాలని, ఇందుకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి అధికారిని, పట్టణ/నగర ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించాలని, ప్రతి ఉమ్మడి జిల్లాకు ఇటీవల వరదల సమయంలో వేసిన సీనియర్ అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. క్షేత్ర స్థాయి పరిశీలన సమగ్రంగా కచ్చితత్వంతో చేపట్టాలని, ఎటువంటి లోపాలకు తావులేకుండా చూడాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. సమీక్షలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శులు అజిత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు సంగీత సత్యానారాయణ, మాణిక్ రాజ్, షానవాజ్ ఖాసీం, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రపతితో మంత్రి సీతక్క భేటీ

**ములుగు మున్సిపాలిటీ బిల్లును ఆమోదించాలని విజ్ఞప్తి**

హైదరాబాద్ : బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముతో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమల శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటిగా మార్చే చట్టానికి ఆమోదం తెలపాలని రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించారు. రెండు సంవత్సరాలుగా రాష్ట్రపతి కార్యాలయంలో ములుగు మున్సిపాలిటీ బిల్లు పెండింగ్ లో ఉందని, బిల్లును ఆమోదిస్తే ములుగు కి మున్సిపాలిటీ హోదా దక్కుతుందని రాష్ట్రపతికి మంత్రి సీతక్క వివరించారు. త్వరలో బిల్లు క్లియర్ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము హైదరాబాద్ చేరుకున్నప్పటి నుంచి, ఢిల్లీకి తిరుగు ప్రయాణం అయ్యేంత వరకు రాష్ట్రపతి పర్యటన ఆద్యంతం మినిస్టర్ ఇన్ వెయిటింగ్ హోదాలో మంత్రి సీతక్క రాష్ట్రపతి వెంటే ఉన్నారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ కార్యక్రమన్ని రాష్ట్రపతి ప్రారంభించగా అదే వేదిక నుంచి మంత్రి సీతక్క ప్రసంగించారు. ఈశాన్య రాష్ట్రాల సంప్రదాయ నృత్యాలతో కళా మహోత్సవ కార్యక్రమం కొనసాగటం పట్ల సీతక్క హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆదివాసి బిడ్డగా ఆదివాసి గిరిజనుల నృత్యాలు తనను కట్టిపడేస్తాయని, నృత్యాలను తాను ఎంతగానో ఆస్వాదిస్థానాన్ని చెప్పారు. ఎవరు ఏ స్థాయికి ఎదిగినా తమ మూలాలను మరిచిపోవద్దని కోరారు. సంస్కృతి సాంప్రదాయాల వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. దేశంలో ఎన్నో కులాలు, ప్రాంతాలు, జాతులు ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వమే భారత దేశానికి అసలైన బలమని తెలిపారు.

హైదరాబాద్ పర్యటన ముగించుకొని ఢిల్లీ బయలుదేరిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గారికి బేగంపేట విమానాశ్రయంలో తెలంగాణ పల్లె సంస్కృతి ఉట్టిపడే పెయింటింగ్ ను రాష్ట్రపతికి మంత్రి సీతక్క బహుకరించారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, సహచర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు హార్కర వేణుగోపాల్ తో కలిసి మంత్రి సీతక్క వీడ్కోలు పలికారు.

# హిజ్‌బొల్లా చీఫ్‌ను అంతమొందించేందుకు 80 టన్నులకుపైగా బాంబులు

న్యూ డిల్లీ సెప్టెంబర్ 28: ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హిజ్‌బొల్లా అధినేత హస్సన్ నస్రల్లా హతమైన విషయం తెలిసిందే. హిజ్‌బొల్లా చీఫ్‌ను అంతమొందించేందుకు ఇజ్రాయెల్ ఏకంగా 80 టన్నులకుపైగా బాంబులను వాడినట్లు స్థానిక మీడియా నివేదించింది. నస్రల్లాను అంతమొందించడమే లక్ష్యంగా లెబనాన్ రాజధాని బీరుట్‌పై శుక్రవారం ఇజ్రాయెల్ భీకర దాడులకు తెగబడిన విషయం తెలిసిందే. బీరుట్ లో ఉన్న బిల్డింగ్‌లపై వైమానిక దాడులకు పాల్పడింది. ఆ సిటీలో ఉన్న హిజ్‌బొల్లా కమాండ్ సెంటర్‌పై తీవ్ర స్థాయిలో వైమానిక దాడి జరిగింది. దక్షిణ లెబనాన్‌లోని దాహియాలోని భూగర్భంలో ఉన్న హిజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది. సుమారు 80కిపైగా



బాంబులను హిజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై వేసినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. బంకర్లలోకి చొచ్చుకెళ్లేంత బరువు ఉన్న బాంబులను ఐడీఎఫ్ వాడినట్లు పేర్కొంది. ఇందుకోసం ఉపయోగించిన ఒక్కో బాంబు సగటున ఒక టన్ను బరువు ఉంటుందని తెలిపింది. మరోవైపు తమ దాడుల్లో హిజ్‌బొల్లా చీఫ్ హతమైనట్లు ఇజ్రాయెల్ సైన్యం శనివారం ధ్రువీకరించింది. 'హసన్ నస్రల్లా ఇకపై ప్రపంచాన్ని భయభ్రాంతులకు గురిచేయలేరు' అంటూ ఐడీఎఫ్ ట్వీట్ చేసింది. ఇదిలా ఉండగా.. నస్రల్లా హతం వేళ ఇరాన్ అప్రమత్తమైంది. భద్రతా కారణాల దృష్ట్యా తన సుప్రీమ్ లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు సంబంధిత అధికారులు వెల్లడించినట్లుగా అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అదే సమయంలో నస్రల్లా హతం వేళ తదుపరి కార్యాచరణ విషయంలో హిజ్‌బొల్లా, ఇతర సంస్థలతో ఇరాన్ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు సరదు అధికారులు వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియా నివేదించింది.



## వెండి తెరపై తెలంగాణా
# కీర్తి పతాకం

### – పైడి జైరాజ్!
### –ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ జాతి గర్వించదగిన అద్భుతమైన కళాకారుడు, దర్శకుడు, నటుడు, నిర్మాత పైడి జయరాజ్ అని, స్వాతంత్ర్యానికి పూర్వమే ముంబైకి వెళ్లి అక్కడ బాలీవుడ్ లో తనదైన ప్రతిభతో ప్రత్యేక ముద్ర వేసి గొప్ప హీరోగా వెలుగొందాడని, కరీంనగర్ నుంచి మొదలెట్టి హైదరాబాద్ వ్యాయామశాలలలో శిక్షణ పొంది, జాతీయ చలనచిత్ర సీమను కొన్ని దశాబ్దాల కాలం పాటు ఏలిన గొప్ప నటుడు పైడి జైరాజ్ అనీ, సినిమాలలో నటించాలనే తన కలను సాధించడం కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొని గెలిచిన జైరాజ్ జీవితం ఒక వ్యక్తిత్వ వికాస పాఠం అనీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొనియాడారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణలో సినీరంగంలో ఎదుగుదామనుకునే నవ యువ దర్శకులు, నటులు ముందుకెళ్లాలని ఆయన సూచించారు. పైడి జయరాజ్ 115వ జయంతి సందర్భంగా ప్రముఖ జర్నలిస్ట్, నంది పురస్కార గ్రహీత పొన్నం రవిచంద్ర, పైడి జయరాజ్ జీవితం పై రాసిన "ద ఫస్ట్ యాక్షన్ హీరో " పుస్తకాన్ని సచివాలయంలో ఈరోజు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. పుస్తక రచయిత పొన్నం రవిచంద్ర పైడి జయరాజ్ 1980లోనే దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని పొందారని,

దాదాపు 130కి పైగా సినిమాలలో హీరోగా నటించారని, మూకీ సినిమాల కాలం లోనే తెలంగాణ ప్రాంతం నుంచి ముంబైకి వెళ్లి ఆనాటి పృథ్వీరాజ్ కపూర్, శాంతారామ్,అశోక్ కుమార్ వంటి గొప్ప నటుల సరసన తనదైన ముద్రను వేసి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగుర వేశాడు అని వివరించారు. ఆయన జీవిత చరిత్రని పుస్తకం గానే కాకుండా, డాక్యుమెంటరీగా కూడా తీశామని, దీనికోసం వందలాది ఫోటోగ్రాఫ్ లను జైరాజ్ గారి వారసుల నుంచి సేకరించి ఈ గ్రంథ రచన చేశామని వివరించారు. ఆయన పేరిట తెలంగాణ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని వినతి పత్రం అందించారు. ఈ పుస్తకావిష్కరణలో రవాణా,బీసీ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, తిరుపతి ఇతరులు పాల్గొన్నారు.

# మూసీలో నీళ్లు పారించాలి అనుకుంటున్నావా..?

- పేదోళ్ల కన్నీళ్లు, రక్తం పారించాలి అనుకుంటున్నావా..?
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు

హైదరాబాద్ సెప్టెంబర్ 28 : మూసీ ప్రక్షాళన పేరిట.. నది పరివాహక ప్రాంతంలో ఉన్న నిర్మాణాలను కూల్చేసేందుకు సిద్ధమైన సీఎం రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగావు. మూసీలో నీళ్లు పారించాలి అనుకుంటున్నావా.

.? పేదోళ్ల కన్నీళ్లు, రక్తం పారించాలి అనుకుంటున్నావా..? అని రేవంత్‌పై హరీశ్‌రావు మండిపడ్డారు. గాంధీ ఆస్పత్రి వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ హైడ్రా వేధింపులు భరించలేక.. ఆందోళనతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటికే 3 ఆత్మహత్యలు జరిగాయి. ఇంకా ఎంత మందిని చంపదలచుకున్నావు. బుచ్చమ్మది ఆత్మహత్య కాదు.. ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్య. నీ యొక్క తప్పిదాలు, చర్యల వల్ల పేదోళ్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

దేని కోసం మూసీ సుందరీకరణ చేస్తున్నవ్. ఎంత మందిని పొట్టన పెట్టుకోదలుచుకున్నావ్.. ఈ రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి.. వాటిని షరిష్కరించు అని హరీశ్‌రావు సూచించారు. గాంధీ ఆస్పత్రిలోని ప్రయివేటు మెడికల్ షాపుల వద్ద లైన్లలో నిలబడి మందులు కొంటున్నారు. ఆస్పత్రిలో ఉచితంగా ఇచ్చే పారాసిటామల్, గ్యాస్ సమస్యకు వాడే మందుల్లేక విలవిలలాడిపోతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వీర్యం చేశారు రేవంత్ రెడ్డి. రెసిడెన్షియల్ హాస్టల్‌లో



పిల్లలు అస్వస్థతకు గురై ఆస్పత్రుల పాలవుతున్నారు. వ్యాధులతో లక్షలాది మంది బాధపడుతున్నారు.

ఆ పనుల మీద రివ్యూ చేయమంటే కూల్చే పనిమీద పడ్డడు. నీవు కట్టే పని చేయ్.. హైదరాబాద్‌ను నిలబెట్టే పయత్నం చేయ్. ఈ పిచ్చి ప్రయత్నాలు మానుకో.. కూల్చివేతలు మానుకో.. పేద ప్రజల ఉసురు పోసుకోవద్దని హెచ్చరిస్తున్నాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు ఘన స్వాగతం

హైదరాబాద్ సెప్టెంబర్ 28 : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ఢిల్లీ నుంచి ఎయిర్ ఫోర్స్ విమానంలో హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా మినిస్టర్ ఇన్ వెయిటింగ్‌గా మంత్రి సీతక్కను రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసింది. రాష్ట్రపతిని స్వాగతించడం మొదలు సాగనంపడం వరకు ముర్ము వెంట సీతక్క ఉండనున్నారు.



# ముంబై మహానగరానికి ఉగ్ర ముప్పు..

ముంబై సెప్టెంబర్ 28: దేశ ఆర్థిక రాజధాని ముంబై లో భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ముంబై మహానగరానికి ఉగ్ర ముప్పు పొంచి ఉన్నట్టు కేంద్ర నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో అప్రమత్తమైన నగర పోలీసులు ముంబై వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టారు. రద్దీ ప్రాంతాలతోపాటు మతపరమైన ప్రాంతాల్లో సైతం పోలీసులు భారీగా మోహరించారు. ఆయా ప్రాంతాల్లో మాక్ డ్రిల్స్ సైతం నిర్వహించాలని ఆదేశించినట్లు నగర పోలీస్ ఉన్నతాధికారి ఒకరు శనివారం వెల్లడించారు. నగరంలోని డీసీపీలు (డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్) కూడా తమ తమ జోన్లలో భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే ముందు జాగ్రత్త చర్యగా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని సూచించారు. అయితే, పండుగల సీజన్ నేపథ్యంలో నగరంలో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 10 రోజులపాటు గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్న ముంబై వాసులు ఇప్పుడు దుర్గాపూజ, దసరా, దీపావళి పండగలు సిద్ధమవుతున్నట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా నవంబర్‌లో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగే అవకాశ ఉన్నందున నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పోలీసు ఉన్నతాధికారి వెల్లడించారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. సంగారెడ్డి లోని కేవలం కిషన్ భవన్లో జిల్లా మహాసభలను శనివారం నిర్వహించారు. వికలాంగుల పెన్షన్ కింద ప్రభుత్వం వాటా కేంద్ర ప్రభుత్వం 5 వేలకు పెంచాలని కోరారు. సంగారెడ్డి జిల్లాలోని కేవలం కిషన్ భవన్లో నిర్వహించినటువంటి వికలాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఐదు శాతం ఇవ్వాలని వారు కోరారు. వికలాంగులను పట్టించుకోకపోవడం ఎన్నికల ముందు హామీ ఇచ్చినటువంటి 6000 పెన్షన్ ఇవ్వకపోవడం పెద్ద తప్పు అని ఆయన తెలిపారు. ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలను ఒక్క మాట కూడా నిలబెట్టుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆయన తెలిపారు. రేపు పంచాయతీ ఎన్నికల్లో ఎలా ఓటు అడుగుతారో తెలుస్తుందని వారు డిమాండ్ చేశారు. ఉచిత బస్సులు ఒకటి పెట్టి ఆడవారికి లేని పంచులు పెట్టి గడ్డమీద కూసున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వికలాంగుల సంఘం ఖండించింది.

# సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ రికవరీ..

**– జిల్లాఅదనపు.ఎస్.పి. .ఎస్.మహేందర్**




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) శనివారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి . గారి ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్.పి. అడ్మిన్ ఎస్.మహేందర్ పోగొట్టుకున్న ఫోన్ ను అప్పగించడం అయినది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్.పి. అడ్మిన్ ఎస్.మహేందర్ మాట్లాడుతూ.. మెదక్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ప్రొఫెసర్ శ్రీ వర్ధిల్లి మురళి గారి యొక్క సెల్ ఫోన్ గత సంవత్సరం క్రితం బస్సులో ప్రయాణం చేస్తుండగా మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మిస్ అయినది. ఇట్టి విషయంలో మీసేవ ద్వారా దరఖాస్తు చేయగా సదరు మొబైల్ యొక్క వివరాలు సిఈఐఆర్ (%జజు×=%) పోర్టల్ నందు అప్లోడ్ చేయగా గత నెల రోజుల క్రితం సదరు మొబైల్ తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట మండలం కాట్రావుపల్లి గ్రామంలో ట్రేస్ అయినదని సామాచారం రాగా అట్టి మొబైల్ ఫోన్ ని ఆంధ్ర పోలీసుల సహకారంతో సదరు మొబైల్ ను జిల్లా పోలీస్ కార్యాలయం కు ఈ రోజు తెప్పించి అడిషనల్ ఎస్పీ మెదక్ గారి ద్వారా మురళి గారికి మొబైల్ అందజేయమైనది ఇట్టి సందర్భంగా తమ విద్యార్థులకు చట్టం పట్ల పోలీసు వ్యవస్థ పట్ల నమ్మకం కలిగి ఉండి క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించవలసినదిగా ప్రొఫెసర్ గారిని మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎండి హుస్సేన్ గారిని తెలియజేసినారు. ఈ ఫోన్ కనుగొనుటకు కష్టపడిన కానిస్టేబుల్ ఎస్. లక్ష్మి నారాయణ ఈ సందర్భంగా అబినందించినారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం: రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మనోహర బాద్ గౌతొజిగూడ గ్రామంలో బహిష్కరణకు గురైన కుటుంబానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ బృందం, అధికారులు ప్రభుత్వ పోలీసు అధికారులు అండగా ఉంటారని గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేటట్లు అధికారులు కృషి చేయాలని రాష్ట్రఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు మనోహరాబాద్ మండలం గౌతేజిగూడ గ్రామంలో శనివారం ఎస్సీ ఎస్టీల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు మానవులంతా సమానమని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఎస్సీ ఎస్టీ కేసులో పరారీలో ఉన్న వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించినట్లు చెప్పారు అందరూ అరెస్టు విడుదలైన తర్వాత రోజు గ్రామ ప్రజలతో కలిసి భోజనం ఏర్పాటు చేయాలని చెప్పినట్లు చెప్పారు ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం జరపాలని జిల్లా కలెక్టర్కు ఎస్పీకి ఆదేశిస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రతినెల పౌర హక్కుల దినం జరపడం వల్ల ప్రజలలో అనుమానాలు తొలగిపోతాయని అందరూ సమానమేనని అంతా ఒకటేనని భావన కలుగుతుందని అన్నారు బాధ్యత కుటుంబం గ్రామంలోని ఉండాలని వారికి అండగా తాము ఉంటామని చెప్పారు ఎస్సీ ఎస్టీ కేసులు పదారిలో ఉన్న వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని ఆయన ఆదేశించారు బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ఉండాలంటే భయంగా ఉందని తాము వేరేచోటికి వెళ్లి బతుకుదామని ఆలోచనలు ఉన్నామని వారు రుద్దిస్తూ చెప్పారు తమ గురించి ఆలోచించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవద్దని గ్రామస్తులు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు , జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి , డిఎస్పి వెంకట్ రెడ్డి , సిఐ రంగా కృష్ణ , ఎస్సై సుభాష్ గౌడ్ , తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు సమావేశం ముగియడంతో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెళ్తున్న క్రమంలో గ్రామస్తులు వారి సమస్యను ఆయనకు చెప్పడానికి వచ్చిన కొందరు మహిళలు సమావేశానికి పిలిచారు మహిళలను ఎందుకు మాట్లాడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు

# తెలంగాణ మనముదిరాజ్ మహాసభ

**– జిల్లా అధ్యక్షులుగా బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (అంజనేయులు) తెలంగాణ మనముదిరాజ్ మహాసభ మెదక్ జిల్లా కార్యవర్గం శనివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయింది. హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ మనముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా రాగి రాములు ముదిరాజ్, చిమ్మనమైన శ్రీనివాస్ ముదిరాజ్, ప్యాట స్వామి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా తలారి సంతోష్, కార్యదర్శులుగా కొడిచరపు శివరాజ్, వదలపర్తి శ్రీనివాస్, తొంటవాలి యాదగిరి, సంయుక్త కార్యదర్శులుగా పోచన్నోల గణేష్ , భూమ కిషన్ , కోశాధికారిగా అబ్బరబోయిన గంగారాములు, అధికార ప్రతినిధిగా పాపన్నపేట శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా భీమరి కుమార్ లు ఏకగ్రీవం కాగా నూతన కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శులు సలేంద్ర శివయ్య, మద్దెల సంతోష్, ముశెట్టి కిష్టయ్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య కార్మికుల వల్లే గ్రామాల పరిశుభ్రత...

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : గ్రామాలు పరిశుభ్రంగా ఉండటంలో ప్రధాన పాత్ర పారిశుధ్య కర్మికులే అని వారి సేవలు వెలకట్టలేనివని ముప్పిరెడ్డిపల్లి తాజా మాజీ సర్పంచి ప్రభావతి పెంటయ్య అన్నారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ దసరా పండుగ కనుకాగా రెండు జతల బట్టలు పంపిణీ చేశారు. పదవులు ఉన్న లేకున్నా గ్రామానికి సేవలందిస్తున్న నిరు పేదలకు పరిశుద్ధ కార్మికులకు ఎల్లపుడూ తోడుగా ఉంటామని అన్నారు. పుట్టిన ఉరికి సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తురి నర్సింలు నగేష్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి లో వావ్ తాజ్ మహల్ ఎగ్జిబిషన్ ప్రారంభం

కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి కె పి హెచ్ బి నెక్సస్ మాల్ సమీపంలో వావ్ తాజ్ మహల్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఎక్స్పో ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం అవుతుందని నిర్వాహకులు రాజారెడ్డి ,వెంకటరెడ్డి తెలిపారు . వారు మాట్లాడుతూ తాజ్ మహల్ నమూనను మరియు ఎర్రకోట ముఖద్వారం ఏర్పాటు చేశామన్నారు. ఎగ్జిబిషన్ ఎక్స్పోలో రోబోటిక్ జంతువులు మరియు ప్రత్యక్షంగా 60 రకాల పక్షులను కూడా ఏర్పాటు చేశామని . చిన్నారులకు పెద్దలకు దేశ నలుమూలల నుండి విచ్చేసినటువంటి 100పైగా హ్యాండ్ లోమ్ హ్యాండ్ క్రాఫ్ట్ మరియు వివిధ వస్తువులు ప్రదర్శనలో ఉంటాయని రకరకాల తినుబండారాలు కూడ ఉంటాయని ఈ ఎగ్జిబిషన్ సెప్టెంబర్ 29 నుండి 70 రోజుల వరకు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ప్రదర్శనలో ఉంటుందని దసరా, దీపావళి సెలవులు సందర్శకులు సందర్శించవచ్చని ఈ ఎగ్జిబిషన్ ద్వారా 600 మందికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ఎగ్జిబిషన్ పర్మిషన్ ఇచ్చినందుకు కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ వారికి మరియుసీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు.



# ప్రభుత్వ భూమిని కాపాడాలని కొండకల్ గ్రామస్తులు డిమాండ్

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలం కొండకల్ గ్రామంలోని బిలా దాఖలా భూమి వద్దకు శనివారం గ్రామస్తులు ముక్కుమ్మడిగా వెలుచుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సర్వే నెంబర్ లేని 48 ఎకరాల బిలా దాఖలా భూమి ఆక్రమణకు గురైనా, అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆక్రమణలకు ప్రభుత్వ అధికారులే వత్తాసు పలుకుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. కోట్ల విలువ చేసే భూమిని కబ్జా చేస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. భూమి కోర్టు పరిధిలో ఉండగా రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు ఎలా రిజిస్టర్ చేస్తారని ప్రశ్నించారు. కాగా గ్రామస్తులు ఆందోళన చేస్తుండగా నార్సింగి ఏసిపి రమణ గౌడ్ అక్కడికి చేరుకున్నారు. భూమి విషయం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. పరిష్కారం కానీయెడల కోర్టును ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందని అన్నారు. రోడ్డుపై బయట ఇస్తే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ఆందోళనకారులకు ఆయన నచ్చచెప్పారు.



# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం: రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మనోహర బాద్ గౌతొజిగూడ గ్రామంలో బహిష్కరణకు గురైన కుటుంబానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ బృందం, అధికారులు ప్రభుత్వ పోలీసు అధికారులు అండగా ఉంటారని గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేటట్లు అధికారులు కృషి చేయాలని రాష్ట్రఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు మనోహరాబాద్ మండలం గౌతేజిగూడ గ్రామంలో శనివారం ఎస్సీ ఎస్టీల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు మానవులంతా సమానమని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఎస్సీ ఎస్టీ కేసులో పరారీలో ఉన్న వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించినట్లు చెప్పారు అందరూ అరెస్టు విడుదలైన తర్వాత రోజు గ్రామ ప్రజలతో కలిసి భోజనం ఏర్పాటు చేయాలని చెప్పినట్లు చెప్పారు ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం జరపాలని జిల్లా కలెక్టర్కు ఎస్పీకి ఆదేశిస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రతినెల పౌర హక్కుల దినం జరపడం వల్ల ప్రజలలో అనుమానాలు తొలగిపోతాయని అందరూ సమానమేనని అంతా ఒకటేనని భావన కలుగుతుందని అన్నారు బాధ్యత కుటుంబం గ్రామంలోని ఉండాలని వారికి అండగా తాము ఉంటామని చెప్పారు ఎస్సీ ఎస్టీ కేసులు పదారిలో ఉన్న వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని ఆయన ఆదేశించారు బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ఉండాలంటే భయంగా ఉందని తాము వేరేచోటికి వెళ్లి బతుకుదామని ఆలోచనలు ఉన్నామని వారు రుద్దిస్తూ చెప్పారు తమ గురించి ఆలోచించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవద్దని గ్రామస్తులు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు , జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి , డిఎస్పి వెంకట్ రెడ్డి , సిఐ రంగా కృష్ణ , ఎస్సై సుభాష్ గౌడ్ , తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు సమావేశం ముగియడంతో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెళ్తున్న క్రమంలో గ్రామస్తులు వారి సమస్యను ఆయనకు చెప్పడానికి వచ్చిన కొందరు మహిళలు సమావేశానికి పిలిచారు మహిళలను ఎందుకు మాట్లాడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు



# భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్ పల్లి సెప్టెంబర్ 28(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నేటి యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని సూచించారు పోరాడితే పోయేది లేదు అంటూ షాహిద్ భగత్ సింగ్ చూపిన బాటను యువత అనుసరించాలన్నారు ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, జ్యోతి, లక్ష్మయ్య, నరసింహ యాదవ్, సుధాకర్, అరుణ్ ,కృష్ణారావు, అనిల్, అస్లాం, భరత్ , రమణ, నరేందర్, క్రిస్టోఫర్, టైగర్ యాదగిరి, అరుణ్, జమీర్ ,ఆయాజ్ ,తదితరులు పాల్గొన్నారు

# 30వ తేదీన సంగారెడ్డి కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఈనెల 30వ తేదీన ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం ఒకరు ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒకటి ముప్పై గంటల వరకు ప్రజల నుంచి నేరగా వినతి పత్రాలు సేకరిస్తామని తెలిపారు. అన్ని శాఖల వారు అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు. ప్రజావాణిలో ఇచ్చినటువంటి సమస్యలను తొందరగానే వెరిఫై చేస్తున్నామని ఆమె తెలిపారు. ఏది ఏమైనా సమస్యలు అధికారులకు వస్తే సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని అధికారులు అందరికీ ఆమె సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలకు వస్తు సామాగ్రిని అందజేసిన జాస్ అలుక్కాస్ జ్యూవలరి సంస్థ



కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి మున్సిపల్ అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాస్ అలుక్కాస్ జ్యూవెల్లరి సంస్థ భారీగా వస్తు సామగ్రి అందజేశారు . ఎల్లమ్మబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సంస్థ మేనేజర్ ఫిన్ వర్గీస్,ఫ్లోర్ మేనేజర్ నితిన్ కలిసి విద్యార్థులు కూర్చోవడాని అవసరమైన కార్పెట్లు,కుర్చీలు సౌండ్ సిస్టమ్స్ బాక్సులు,బోర్డులు ఆరు తరగతి గదుల కిటికీలకు మెష్ లు సుమారు 2,10,300 విలువగల వస్తువులు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధ పద్మజ మాట్లాడుతూ ఇట్టి సామగ్రిని ఉపయోగించుకొని విద్యార్థులు ఇష్టపడి చదువుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ రావు,సీతాలక్ష్మి,శ్రీనివాస్,సిద్దయ్యవిజయలక్ష్మి,సుధారాణి,గోవింద్,లక్మప్ప,విఠల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు భరోసా పెద్దపేట




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం..,. సంగారెడ్డి జిల్లా మహిళలు బాలికల భద్రత భరోసా కు పెద్దపీట వేస్తుందని అదనపు ఎస్పీ సంజీవరావు తెలిపారు. భరోసా కేంద్రం ప్రారంభమైన నాలుగు సంవత్సరాలు పూర్తయినందున సంగారెడ్డిలోని భరోసా కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు పిల్లలు మనం విడి నిర్ణయంగా ముందుకు రావాలని తెలిపారు. మహిళా పోలీసులు గానీ మహిళలకు పకడ్బందీ భరోసా పెద్దపీట వేశారని ఆయన తెలిపారు. సి టీమ్స్ గాని మహిళలకు భరోసాగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. మహిళలకు ఏ ఇబ్బందులు వచ్చినా సంగారెడ్డి లోని మహిళ పోలీస్ స్టేషన్లో మహిళా భరోసా కేంద్రంలో కానీ వారు వినరు సమర్పించుకోవచ్చని ఆయన తెలిపారు. మహిళలకు పెద్దపీట వేయడం పోలీసు వ్యవస్థలో ఒక మార్పు అని ఆయన తెలిపారు. ప్రజలందరూ మహిళా భరోసా పెద్దపీటను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ, ప్రమీల, ఎస్సై పూలబాయి, భరోసా సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# హైడ్రా చేస్తున్న అరాచకాలతో పేద ప్రజల ప్రాణాలు బలవుతున్నాయి ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గంలో హైడ్రా కూల్చివేతలు చేపడుతున్న భయానికే బుచ్చమ్మనే ఆత్మహత్యకు పాల్పడింది అని . ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాధితుల కుటుంభాన్ని పరామర్శించారు. రాత్రి సమయాలలో డ్రోన్లతో వీడియోలు తీస్తున్నారని భయభ్రాంతులకు గురవుతున్న రాజీవ్ గాంధీ నగర్ కాలనీవాసుల తో కలిసి సమస్యలను తెలుసుకొని, ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దు హైడ్రా చేస్తున్న అరాచకాలతో పేద ప్రజల ప్రాణాలు బలవుతున్నాయని అందులో భాగంగానే బుచ్చమ్మ అనే మహిళ తన ముగ్గురు బిడ్డలకు పెళ్లిళ్ల కానుకగా ముగ్గురికి ఇంటి స్థలాలను కట్నంగా ఇచ్చిందన్నారు. అందులో ఇద్దరి కూతుర్లకు నల్లచెరువు సమీపంలో ఇండ్లు ఏర్పాటు చేసుకున్నారని వాటి చుట్టుపక్కల ప్రాంతాలలో షెడ్లను కూల్చివేయడంతో పాటు వారి బిడ్డలు ఉంటున్న ఇండ్లను కూడా ఖాళీ చేయాలని అధికారులు చెప్పారని ఆ మనస్థాపంతో గత నాలుగు రోజులుగా మనోవేదనకు గురై శుక్రవారం రోజు ఉరేసుకొని చనిపోయిందని దానికి కారణం తన బిడ్డల ఇండ్లు కూల్చివేస్తే ఎక్కడ రోడ్డు ఫాలో అవుతారని మనస్థాపంతోనే చనిపోయిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు కనీస వివరాలు వాడకుండా తప్పుడు సమాచారాలను పై అధికారులకు ఇవ్వడం సరైన పద్ధతి కాదని చనిపోయిన కుటుంబాలకు అండగా నిలబడితే తమ కుటుంబంలో ఉన్న వారైనా మంచిగా ఉ ంటారని ఎమ్మెల్యే అన్నారు. రాజీవ్ గాంధీ నగర్ లో డ్రోన్లతో వీడియోలు తీసి రాత్రి సమయాలలో ప్రజలకు భయభ్రాంతులకు గురిచేస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకునే విధంగా స్థానిక కార్పొరేటర్ సభిహా గౌసిద్దిన్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, పగుడాల బాబురావు, మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యునిగా కంది శ్రీనివాస్ రెడ్డి



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యునిగా మెదక్ జిల్లా సీనియర్ జర్నలిస్టు కంది శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు టీయూడబ్ల్యుజే ( ఐ జే యూ) యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ ఆలీ, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణలు ఉత్తర్వులు జారీ చేశారు. కంది శ్రీనివాస్ రెడ్డి జిల్లాలో వివిధ దినపత్రికలలో పనిచేశారు. ప్రస్తుతం జిల్లా ఫైనీర్ దినపత్రిక జిల్లా ప్రతినిధిగా,సిద్దిపేట టైమ్స్ డిజిటల్ దిన పత్రిక డైరెక్టర్ గా, కొనసాగుతున్నారు. గతంలో ఉమ్మడి జిల్లా అక్రిడిటీషన్ కమిటీ సభ్యునిగా, జాతీయ కౌన్సిల్ సభ్యునిగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం, ఉమ్మడి జిల్లాకో కన్వీనర్ గా, మెదక్ పొలిటికల్ జేఏసీ కో కన్వీనర్ గా పనిచేశారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్షులు విరాహాత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాం నారాయణ,లకు కృతజ్ఞతలు. ఇందుకు సహకరించిన జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శర్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యునిగా నియమించి నందుకు తనపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. గ్రామీణ విలేకరుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తాను అన్నారు.

# బుచ్చమ్మ మరణం పట్ల సంతాపం తెలియజేసి పార్లమెంట్ సభ్యు ఈటెల రాజేందర్



కూకట్ పల్లి సెప్టెంబర్ 28 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి యాదవబస్తీలో నివాసముంటున్న బుచ్చమ్మ అనే మహిళ తన పిల్లలకు ఇచ్చిన ఇళ్లను హైడ్రా కూల్చేస్తారన్న భయంతో శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడిందని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బుచ్చమ్మ నివాసానికి విచ్చేసి ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని మీకు అండగా మేము ఉన్నామని భరోసా ఇచ్చారు, అనంతరం వారు మాట్లాడుతూ హైడ్రా అనవసరంగా ఒక ఆడబిడ్డ నిండు ప్రాణాన్ని తీసుకుందని, ప్రభుత్వం యొక్క పనితీరు పేద మధ్యతరగతి ప్రజల విషయంలో కక్షపూరితంగా, నిరంకుశంగా ఉందని, బడా బాబులకు కొమ్ము కాస్తున్నారని పక్షపాత ధోరణి వహిస్తుందని హైడ్రా పై మండి పడ్డారు, హైడ్రా బాధితులకు మేము అండగా ఉంటామని వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఈటెల రాజేందర్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోదీతో ఎంకే స్టాలిన్ 45 నిమిషాలు భేటీ

**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని డీఎంకే అధ్యక్షుడు, తమళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ శుక్రవారంనాడు ఢిల్లీలో కలుసుకున్నారు. 'సమగ్ర శిక్షా స్కీమ్' కింద కేంద్ర నిధులు విడుదల చేయాలని, 50:50 ఈక్విటీ షేర్ కింద చెన్నై మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఫేజ్-2కు అనుమతి ఇవ్వాలని ప్రధానిని ఆయన కోరారు. భారత మత్స్యకారులకు సంప్రదాయంగా ఉన్న చేపటవేట హక్కులను పరిరక్షించాలని, సముద్ర జలాల్లో పట్టుకున్న తమిళ మత్స్యకారులు, వారి పడవలను త్వరితగతిని విడిపించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఒక విజ్ఞాపన పత్రాన్ని ప్రధానికి స్టాలిన్ అందజేశారు. సుమారు 45 నిమిషాల పాటు ఉభయులూ భేటీ అయ్యారు. ప్రధానితో భేటీ అనంతరం మీడియాతో స్టాలిన్ మాట్లాడుతూ, సహజంగా ఇలాంటి సమావేశాలకు 15 నిమిషాలు సమయం ఇస్తారని, అయితే ఈసారి ఉభయులూ 45 నిమిషాల పాటు మాట్లాడుకున్నామని చెప్పారు. ఒక ముఖ్యమంత్రిగా తాను ఆయనను కలుసుకున్నానని, ప్రధానిగా ఆయన తమ వినతులను ఆలకించారని చెప్పారు. ప్రధానంగా ప్రధానికి మూడు వినతలు చేసినట్టు చెప్పారు. చెన్నై మెట్రోను ఏవిధంగా అయితే కేంద్రం, రాష్ట్రం కలిసి అమలు చేసిందో అదే విధంగా రెండో విడత కూడా అమలు చేయాలని తాము కోరుకుంటున్నామని, అదే విషయాన్ని ప్రధానికి వివరించానని సీఎం చెప్పారు. 2021-22 బడ్జెట్‌లో చెన్నై రైల్ ఫేస్-2 ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తామని నిర్మలా సీతారామన్ ప్రకటించారని, 2022లో కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపిందని చెప్పారు. ఇంతవరకూ, 18,564 కోట్లను పనుల కోసం వెచ్చించామని, అయితే తమిళనాడు కేంద్ర మంత్రి నుంచి అనుమతి పెండింగ్‌లో ఉన్నందున కేంద్రం నుంచి నిధులు తమకు రాలేదని చెప్పారు. దీంతో మెట్రో రైల్ ప్రాజెక్టు నత్తనడక నడుస్తోందని చెప్పారు. ఆ కారణంగా ఎలాంటి జాప్యం లేకుండా నిధులు విడుదల చేయాలని ప్రధానిని కోరినట్టు చెప్పారు. తమిళ మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రధాని జోక్యం చేసుకోవాలని, సమగ్ర శిక్షా పథకం కింద కేంద్ర నిధులను తమిళ నాడుకు విడుదల చేయాలని కూడా కోరినట్టు తెలిపారు.



## కేరళలో రెండో మంకీ పాక్స్ కేసు నమోదు...



కేరళలో మరో మంకీ పాక్స్ కేసు నమోదైంది. ఇటీవల విదేశాల నుంచి ఎర్నాకులం తిరిగి వచ్చిన వ్యక్తికి ఈ వ్యాధి నిర్ధారణ అయింది. ఈ మేరకు కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. అతడి నమూనాలను పరీక్షలకు పంపించగా పాజిటివ్‌గా తేలిందని తెలిపారు. ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉందని తెలిపింది. కేరళలో ఇది రెండో కేసు. భారత దేశంలో మాత్రం ఇది మూడో కేసు. సెప్టెంబర్ 9న తొలి మంకీ పాక్స్ కేసు నమోదయింది. అంతకుముందు, సెప్టెంబర్ 18న యూఏఈ నుంచి మలప్పురానికి వచ్చిన వ్యక్తికి మంకీ పాక్స్ నిర్ధారణ అయినట్టు ఆరోగ్య శాఖ ధృవీకరించింది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే... 122 దేశాల్లో 99,518 మంకీ పాక్స్ కేసులు నమోదయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. మంకీ పాక్స్ ఆఫ్రికా దేశాల్లో విస్తృతంగా వ్యాప్తిస్తుండటంతో అక్కడ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించారు. ఈ నేపథ్యంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మన దేశంలో పలు మార్గదర్శకాలను జారీ చేసింది.

## ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ కొరడా



**చండీగఢ్:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ కొరడా ఝులిపించింది. 13 మంది నాయకులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఆరేళ్ల పాటు పార్టీ నుంచి వారిని బహిష్కరిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఒక ప్రకటనలో తెలిపింది. పార్టీ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థులకు పోటీగా ఈ 13 మంది నేతలు ఇండిపెండెంట్లుగా బరిలోకి దిగడంతో కాంగ్రెస్ ఈ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. పార్టీ బహిష్కరణ వేటు పడిన ప్రముఖ నేతల్లో గల్బా ఎస్సీ నియోజకవర్గానికి చెందిన నరేష్ ధాండే, జింద్ నుంచి ప్రదీప్ దిల్, పుండ్రి నుంచి సజ్జన్ సింగ్, పానిపట్ రూరల్ నుంచి విజయ్ జైన్ తదితరులు ఉన్నారు. తిరుగుబాటు నేతలను పార్టీ నుంచి బహిష్కరిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు ఉదయ్ భాను ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల్లో ఐక్యత, క్రమశిక్షణకు పార్టీ కట్టుబడి ఉందనే సంకేతాలిచ్చారు. తొలుత టిక్కెట్ల కేటాయింపుల విషయంలో పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం చేయడంతో పార్టీ అధిష్టానం వారికి నచ్చచెప్పింది. అయినప్పటికీ కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో అది 13 మంది పార్టీ నేతల బహిష్కరణకు దారితీసింది. పార్టీ అదేశాలతో సీనియర్ నేత, మాజీ మంత్రి సంపత్ సింగ్ నల్వా సీటు నుంచి తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. బవానీ ఖెర సెగ్మెంట్ నుంచి పోటీని రామ్ కిష్ ఫౌజి విరమించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే జస్బీర్ మలౌర్ సైతం పోటీ నుంచి తప్పుకున్నారు. అక్టోబర్ 5న హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, 8న ఫలితాలు వెలువడతాయి.

## తిరుపతి లడ్డూ కల్తీ వివాదం వేళ..
## అయోధ్య రామ మందిరం కీలక నిర్ణయం



భక్తులు మహాప్రసాదంగా భావించే తిరుమల లడ్డూ కల్తీ వివాదం వేళ అయోధ్య రామ మందిరం నిర్వాహకులు కీలక నిర్ణయం తీసుకున్నారు. బాల రాముడికి బయటి సంస్థలు తయారుచేసిన ప్రసాదాలను నైవేద్యంగా పెట్టడంపై నిషేధం విధించారు. ఆలయ పూజారుల సమక్షంలో తయారుచేసిన ప్రసాదాలనే బాలరాముడికి నైవేద్యంగా పెట్టాలని, భక్తులకు ప్రసాదంగా అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ తెలిపారు. మహాప్రసాదంగా భావించే తిరుమల లడ్డూ కల్తీ వివాదం దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి, జంతువుల కొవ్వు ఉపయోగించారన్న ఆరోపణలు పెద్ద దుమారం రేపుతున్నాయి. ఈ లడ్డూ కల్తీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయి. ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. అదే సమయంలో ఆలయాల్లో పెట్టే ప్రసాదం స్వచ్ఛతపై భక్తుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అయోధ్య ఆలయ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా విక్రయిస్తున్న నెయ్యి స్వచ్ఛతపై రామ మందిరం ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ అనుమానం వ్యక్తం చేశారు. 'దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రముఖ ఆలయాలు, మఠాల్లో బయట ఏజెన్సీలు తయారు చేసిన ప్రసాదాలను పూర్తిగా నిషేధించాలి. దేవుళ్లకు ప్రసాదం ఆలయ అర్చకుల పర్యవేక్షణలోనే తయారు చేయాలి. అటువంటి ప్రసాదాన్ని మాత్రమే సమర్పించాలి' అని ఆయన అన్నారు. అదే సమయంలో తిరుపతి బాలాజీ లడ్డూ ప్రసాదంలో కొవ్వు, మాంసాహారం వినియోగిస్తున్నారనే ఆరోపణలపై దేశవ్యాప్తంగా వివాదాలు తీవ్రమవుతున్నాయని ఆయన అన్నారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా భక్తులు, సాధుసన్యాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మార్కెట్లో అమ్ముతున్న నూనె, నెయ్యిల నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## ఛఠ్ పూజ, దీపావళి నేపథ్యంలో రైల్వే కోచ్‌లు పెంపు

రైలు ప్రయాణికులకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుభవార్త చెప్పారు. ఛఠ్ పూజ దీపావళి నేపథ్యంలో రైల్వే కోచ్‌ల సంఖ్యను పెంచుతున్నట్లు ప్రకటించారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 12,500 కోచ్‌లు అదనంగా జత చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. 'ఈ పండుగ సీజన్‌లో 108 రైళ్లలో జనరల్ కోచ్‌ల సంఖ్యను పెంచాం. ఛఠ్ పూజ, దీపావళి ప్రత్యేక రైళ్లకు 12,500 కోచ్‌లు అదనంగా జత చేశాం. 2024-25లో పండగ వేళల్లో ఇప్పటి వరకూ మొత్తం 5,975 రైళ్లను నడపనున్నట్లు ప్రకటించాం. ఈ నిర్ణయం దాదాపు కోటి మందికిపైగా ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఈజీగా తమ గమ్యస్థానాలను కోరుకొనేందుకు సాయపడుతుంది. 2023-24లో పండుగల సీజన్‌లో 4,429 ప్రత్యేక రైళ్లను నడిపించాం' అని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కాగా, దసరా, దీపావళి, ఛట్ పూజ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ ఇప్పటికే ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అక్టోబర్ 5 నుంచి నవంబర్ 12 వరకు ప్రయాణికులకు ఈ రైళ్లు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. కాగా, ఏటా ప్రత్యేక సందర్భాల్లో రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను ప్రయాణికులకు అందుబాటులో ఉంచుతుందన్న విషయం తెలిసిందే. దసరా, దీపావళి, సంక్రాంతి వంటి పెద్ద పెద్ద పండగల దృష్ట్యా ఆయా మార్గాల్లో రైళ్లను నడుపుతుంటుంది. ఇక ఛఠ్ పూజ సమయంలోనూ రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. ఉత్తర భారతీయులు ఛఠ్ పూజను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకుంటారు.